**సీజేపీ నిరసన.. ఢిల్లీలో 57 మెట్రో స్టేషన్ల మూసివేత: సుప్రీంకోర్టు ఏమన్నదంటే?**

● ఈగను చంపడానికి సుత్తి వాడలేరంటూ కేంద్రానికి చురక

ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసనల నేపథ్యంలో మెట్రో, రైలు సర్వీసులపై వింఎ, రైళ్లను రద్దు చేశారు, మెట్రో స్టేషన్లను మూసివేశారు.


# నీలగిరి వార్త

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 10 శనివారం అక్టోబర్ 2026 సంపుటి : 17 సంచిక :333 పేజీలు 12 వెల : 5/-


## విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

● దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

● అక్టోబర్ 16న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొననున్నారు. అక్టోబర్ 14వ తేదీల నుంచి 25 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉత్సవాలు జరిగే పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 ధర గల దర్శన టికెట్లను పూర్తిగా రద్దు చేసింది. కేవలం ఉచిత దర్శనంతో పాటు, తరకు మాత్రమే ప్రోటోకాల్, వీఐపీ దర్శనాలకు సమయం కేటాయించినట్లు ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ తెలిపారు. రద్దీని బట్టి సాయంత్రం వేళ కూడా వీఐపీ దర్శనాలకు మరో స్లాట్ కేటాయించే అవకాశం ఉందని వివరించారు. భక్తుల కోసం భారీ క్యూ కాంప్లెక్స్‌లు, ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధం చేశారు.

# స్థానిక వ్యాపారస్తులారా ఖబర్దార్

## సూర్యాపేట నుంచి వచ్చే ప్రైవేట్ వ్యాపారస్తులను అడ్డుకుంటున్నారు

### బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక

### నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా..

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి సవాల్






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రైతు పండించిన పంట భారతదేశంలో ఎక్కడైనా, ఎప్పుడైనా అమ్ముకునే హక్కు కల్పించింది కేంద్ర ప్రభుత్వం. ప్రస్తుతం సూర్యపేట, ఖమ్మం, నల్గొండ, మిర్యాలగూడ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, ఒంగోల్, రాయలసీమ ప్రాంతంలో వర్షాబావ పరిస్థితుల వల్ల పంటలు పండక పోవడంతో ,ముఖ్యంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బాన్సువాడ నియోజకవర్గంలో, బోధన్ నియోజకవర్గంలో రైతులు అత్యధికంగా వరి సాగు చేశారు. నిజాంసాగర్ పుణ్యమాని ఈ ప్రాంతంలో అధిక శాతం వరి సాగు చేయడంతో ప్రస్తుతం కోతలు మొదలయ్యాయి. కొంతమంది ప్రైవేట్ వ్యాపారస్తులు బయట జిల్లాల నుంచి వచ్చి, ఈ ప్రాంతంలో పచ్చి ధాన్యం కొనుగోలు చేసుకుని పోవడంతో రైస్ మిల్లులకు అందాల్సిన ధాన్యం అందకపోవడంతో, కొంతమంది స్థానిక వ్యాపారస్తులు, బయట నుంచి వచ్చే వ్యాపారస్తులను బెదిరిస్తున్నారని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. ఇటీవల సూర్యపేట నుంచి వచ్చిన వ్యాపారులకు స్థానిక వ్యాపారులు బెదిరించినట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయని, ఎవరైతే స్థానిక వ్యాపారులు, బయట వ్యాపారస్తులు బెదిరిస్తే వారిపై కేసులు నమోదు చేయాలని తెలంగాణ పోలీస్ కు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వమిచ్చే మద్దతు ధర కంటే, ఎక్కువగా ప్రైవేట్ వ్యాపారస్తులు అందించడం వల్ల పచ్చి ధాన్యం వారికి రైతులు అమ్ముకొని లాభాలు పొందుతుంటే, స్థానిక వ్యాపారస్తులు ఆ ధర చెల్లించకుండా, ప్రభుత్వమిచ్చే మద్దతు ధర ఇస్తామని చెప్పడంతో, ఈ ప్రాంత రైతులు బయట జిల్లాల నుంచి వచ్చిన వ్యాపారస్తులకు, రైతులు దాన్యం అమ్ముకొని లాభాలు పొందుతున్నారని, ఈ విషయంలో స్థానిక వ్యాపారస్తులు అడ్డు తగులుతే వారిపై కేసులు నమోదు చేయాలని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. స్థానిక వ్యాపారస్తులు బయట వ్యాపారస్తులను బెదిరిస్తే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ విషయంలో రైస్ మిల్ అసోసియేషన్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి స్పందించారు. తాము ఇతర జిల్లాల నుంచి వచ్చిన వ్యాపారస్తులను బెదిరించినట్లు నిరూపిస్తే తాను రాజకీయంగా సన్యాసం తీసుకుంటానని భాజపా రాష్ట్ర కార్యదర్శి, రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధిమోహన్ రెడ్డి ఈ సందర్భంగా సవాల్ చేశారు. కొంతమంది చేస్తున్న ప్రచారం అబద్ధమని మోహన్ రెడ్డి ఖండించారు. అన్నదాతలు వారికి ఇష్టమొచ్చిన వారికి దాన్యం అమ్ముకునే హక్కు ఉందని, అన్నదాత బాగుంటే తామందరము బాగుంటామని ఆ భగవంతున్ని కోరుకుంటామని మోహన్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. లేనిపోని ఆరోపణలు చేస్తూ ఆ రైతులను ఆగం చేయకూడదని మోహన్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఎస్.ఆర్.ఫౌండేషన్ మహాప్రస్థానం స్మశానవాటిక డిపిఆర్ ప్రెసెంటేషన్ కోసం మున్సిపల్ చైర్ పర్సన్ కి వినతిపత్రం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో అన్ని ఆధునిక వసతులతో కూడిన మహాప్రస్థానం (ఆధునిక వైకుంఠధామం/స్మశానవాటిక) అభివృద్ధి చేయడానికి ఎస్.ఆర్ ఫౌండేషన్ ప్రతిపాదించింది. ఈ మేరకు ఫౌండేషన్ ఛైర్మన్ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి కామారెడ్డి మున్సిపల్ ఛైర్మన్‌కు డి పి ఆర్ కోసం లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ?పట్టణ ప్రజలందరికీ అంతిమ సంస్కారాలు గౌరవప్రదంగా,పరిశుభ్రంగా, సకల సౌకర్యాలతో నిర్వహించేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేసినట్లు ఫౌండేషన్ తెలిపింది. ప్రాజెక్టుకు సంబంధించిన 'డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్', ఆర్కిటెక్చరల్ ప్లాన్ మరియు ఆడియో–విజువల్ ప్రెజెంటేషన్‌ను ఫౌండేషన్ సిద్ధం చేసింది. ఈ ప్రతిపాదనను మున్సిపల్ కౌన్సిల్ ముందుకు తీసుకెళ్లేందుకు, అవసరమైన అనుమతులు మరియు శాఖల సమన్వయం కోసం సమయం కేటాయించాలని కోరారు. ?కామారెడ్డి పట్టణ ప్రజల సంక్షేమం మరియు సౌకర్యం కోసం తలపెట్టిన ఈ ఆధునిక మహాప్రస్థానం ప్రాజెక్టుకు మున్సిపల్ యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎస్.ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,ఎస్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు వెంకట్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఆర్వో గోపాల్ రెడ్డి,ఆర్ఐ సాయిలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద బతుకమ్మ పండగ నేపథ్యంలో ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ ?తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత వైభవంగా, సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మున్సిపాలిటీ పరిధిలోని బతుకమ్మ ఘాట్ వద్ద అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ?బతుకమ్మ ఘాట్ ల వద్ద జరుగుతున్న పారిశుధ్య, విద్యుత్ మరమ్మతు పనులను మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వేడుకలకు వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ?తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ పండుగ అని, మున్సిపాలిటీ తరపున ఘాట్ల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయం, నిమజ్జనానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. మహిళల భద్రత దృష్ట్యా మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది,అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని,మహిళలందరూ సంతోషంగా,సురక్షితంగా ఈ పండుగను జరుపుకోవాలని కోరుతున్నాను అని అన్నారు.
?ఘాట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని పారిశుధ్య అధికారులకు ఆమె సూచించారు. లోతైన నీటి ప్రాంతాల వద్ద ప్రమాదాలు జరగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.
?ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,డీఈ హన్మంత్ రావ్,ఏఈ వేణు,ఆర్వో గోపాల్ రెడ్డి, ఆర్ఐ సాయిలు, రమేష్,ప్రశాంత్,మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువత ఆన్లైన్ మోసాల బారిన పడొద్దు





వరంగల్ సీపీ. ఎన్. శ్వేత, ఐపీఎస్ భావోద్వేగాలను అదుపులో ఉంచుకుంటూ, మన సంస్కృతి విలువలను కాపాడుకుందాం. మంచి చెడుల మధ్య తేడాను గుర్తిస్తూ, బాధ్యతాయుతంగా ముందుకు సాగుదాం.

## కుటుంబ సభ్యులందరికీ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించండి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువత సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని తమ విలువైన భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. అక్టోబర్ నెలను జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన నెల -- చీజూూవీ)లిగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భీమారంలోని ఎస్వీఎస్ కళాశాల ఆడిటోరియంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, భవిష్యత్తులో దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించబోయే వ్యక్తులు మీరేనని, ప్రస్తుతం మీరు ఉన్న వయస్సు జీవితానికి అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. ఈ దశలోనే ప్రతి ఒక్కరూ అవసరమైన అవగాహనను పెంపొందించుకోవాలని, పాటించే విలువలు, అలవాట్లు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వివిధ మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా యువత సోషల్ మీడియాలో పరిచయమయ్యే అపరిచిత వ్యక్తులను గుడ్డిగా నమ్మకూడదని సూచించారు. కొందరు సైబర్ నేరగాళ్లు భావోద్వేగాలను ఆసరాగా చేసుకొని వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, ఇతర సమాచారాన్ని సేకరించి బాధితులను బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, మంచి చెడుల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించి ఆలోచనాత్మకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రానున్న దసరా సెలవులను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ భద్రతా నియమాలను పాటిస్తూ సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ, కేయూసీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ అశోక్, సైబర్ క్రైమ్ ఎస్ఐ శివకుమార్, ఎస్వీఎస్ కళాశాల అధ్యాపకులు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

### చెడు వ్యసనాలకు, సైబర్ మోసాలకు, సోషల్ మీడియాపై,మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందంచే అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ పేరుతో జరిగే మోసాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, మైనర్లపై జరిగే నేరాలు, మహిళల భద్రత, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, తెలియని వ్యక్తులను నమ్మి మోసపోవద్దని, మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల సూచనలు పాటిస్తూ ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని, చిన్న తప్పిదాలు కూడా భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, వారి బృందం పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు. షీ టీమ్ విధులు, మహిళల భద్రత, పోక్సో చట్టం, మైనర్లపై జరిగే నేరాల గురించి డబ్ల్యూపీసీ సౌజన్య వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, సైబర్ నేరాల ఫిర్యాదులకు 1930, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారానికి 1908, మహిళల భద్రత కోసం షీ టీమ్ నంబర్ 8712686094 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో భోజనం అందజేత

## గాజుల అభినయ్ రాజ్ జ్ఞాపకార్థం కొత్త బస్టాండ్ లో అన్నదానం

## కుమారుని జ్ఞాపకాలతో మూడు రోజులుగా సేవా కార్యక్రమాలు






దేవరకొండ నీలగిరి వార్త

దివంగత గాజుల అభినయ్ రాజ్ జ్ఞాపకార్థం పితృ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గాజుల రాజేష్ ఉషారాణి ల ఆర్థిక సహాయంతో కొత్త బస్టాండ్ లో ప్రయాణికులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ గాజుల రాజేష్ ఉషారాణిలు కుమారుడు కీర్తిశేషులు గాజుల . అభినయ్ రాజ్ జ్ఞాపకార్థంగా లయన్స్ క్లబ్ ద్వారా వేలాదిమందికి అన్నదానాలను నిర్వహిస్తూ వారి ఆకలిని తీర్చే కార్యక్రమంలో భాగంగా ఈ వారం రోజులు పితృ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు గతించినట్లయితే వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం కోసం ఈ అన్నదాన కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. గాజుల రాజేష్ ఉషారాణిలు మాట్లాడుతూ తమ కుమారుడు తమ మధ్య లేకపోయినా ప్రతి ఒక్క ఆకలి అయిన వారి ఆకలిలో ఉన్నాడని తాము ఇప్పటికే ఉచిత వైద్య శిబిరాల తో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తూ కుమారుని ఆత్మకు శాంతి చేకూరాలని చేపట్టినట్లు తెలిపారు. గతించిన కుమారుడి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తమ కుటుంబ సభ్యులము సమాజానికి మరింత చేరువవుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే లయన్స్ క్లబ్ లో చేసే కార్యక్రమాలతో పాటు తన కుమారుడు జ్ఞాపకార్థంగా మరికొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నమని తెలిపారు. తన కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లినప్పటికీ ప్రతి క్షణం ఆయన జ్ఞాపకాలను సేవతో చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బుద్దేటి జంగయ్య, ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి చిలుకూరి కాశీనాథ్ ,జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి, లకుమారపు మల్లయ్య, దినేష్, పగిడిమర్రి శ్రీనివాసులు ,గాజుల శ్రీనివాసులు, రాజు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ స్వర్ణకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





## బాధ్యతలు చేపట్టిన స్వర్ణకార సంఘ కమిటీ

## స్వర్ణకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

## అధ్యక్షులు కాసుల వెంకటాచారి

దేవరకొండ నీలగిరి వార్త

స్వర్ణకారుల అభివృద్ధి కోసం పని చేయడంతో పాటు స్వర్ణకార సంఘ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని దేవరకొండ స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడు కాసుల వెంకటాచారి అన్నారు. దేవరకొండ స్వర్ణకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం స్వర్ణకార సంఘ భవనంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రాచకొండ గిరి తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా నాయకులు హాజరుకాగా జరిగిన కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు కాసుల వెంకటాచారి మాట్లాడుతూ గతంలో తాను ప్రధాన కార్యదర్శిగా పనిచేశానని తనపై ఎంతో నమ్మకంతో స్వర్ణకారులు ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు . భవిష్యత్తులో పేద స్వర్ణకారుల కోసం వారి అభివృద్ధి కోసం సంఘ సభ్యులకు కలుపుకొని ముందుకు పోతానని తెలిపారు. జిల్లా నాయకులచే ప్రమాణ స్వీకారం చేయించారు. గౌరవ అధ్యక్షులుగా చేపూరి జగన్, సిరిగిదే విఠలాచారి, అధ్యక్షులుగా కాసుల వెంకటాచారిప్రధాన కార్యదర్శిగా కొండూరు శ్రీనివాస చారి, కోశాధికారిగా కూరేళ్ల కృష్ణ చారి, ఉపాధ్యక్షులుగా మహేశ్వరం శ్రీధర్ కూరేళ్ల లక్ష్మణ చారి ,సహాయ కార్యదర్శిగా శ్రీరామదాసు రమణ ,బాణాల శివ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీరామదాసు పాండురంగ చారి, ప్రచార కార్యదర్శిగా చేపూరి ప్రశాంత్, సంస్కృతిక కార్యదర్శిగా శ్రీరామదాసు జగదీశ్వర చారి లతోపాటు పూర్తి స్థాయి కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మీరు సైతం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎన్నికలు జరుపుకోవడంతోపాటు భవన నిర్మాణాన్ని పూర్తి పూర్తి చేయించాల్సినటువంటి బాధ్యత ఉందని తెలిపారు. నూతన కమిటీని శాలువాలతో సన్మానించగా సభ్యులు సైతం పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ మున్సిపల్ పున్న శైలజ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ స్వర్ణకార సంఘ భవనానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి లో పట్టపగలే భారీ చోరీ

నీలగిరి వార్త/ అక్టోబర్ 9 / నల్గొండ

జిల్లా ప్రతినిధి:శంకర్

నల్లగొండ జిల్లాలోని వేములపల్లి మండల కేంద్రంలో తాళం వేసిన ఇంట్లో పట్టపగలు భారీ చోరీ జరిగింది. దుండగులు 25 తులాలకుపైగా బంగారం, రూ.రెండున్న లక్షల నగదు అపహరించారు. వివరాలివి.. వేములపల్లికి చెందిన నారాయణ శేఖర్ రెడ్డి, సంజాత దంపతులు ఈ నెల 8న ఉదయం ఇంటికి తాళం వేసి మాడుగులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలో తమ బంధువుల ఇంట్లో మైసమ్మ పండుగకు వెళ్లారు. సాయంత్రం తిరిగిరాగా అప్పటికే ఇంటి తాళం తీసి ఉంది. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని వస్తువులు మంచంపై చిందరవందరగా పడి ఉన్నాయి.బీరువాలో దాచిన రూ.2.5 లక్షల నగదు, 25 తులాలకుపైగా బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో చోరీకి జరిగినట్లు నిర్ధారించుకొని స్థానిక పోలీసులను ఆశ్రయించారు. క్లూస్ టీం ఘటనాస్థలంలో ఆధారాలు సేకరించాయి. పట్టపగలు గ్రామ నడిబొడ్డున చోరీ జరగడంతో స్థానికంగా అలజడి రేగింది. దీంతో పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ఒకరిద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.ఘటనా స్థలంలో సేకరించిన వేలిముద్రలను సీసీఎస్ పోలీసులు తమ వద్ద ఉన్న డేటాబేస్‌తో సరిపోలిస్తున్నట్లు సమాచారం.



సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీలను సైతం స్థానిక పోలీసులు విశ్లేషిస్తున్నారు. దుండగులు పకడ్బందీగా చోరీ చేయడంతో ఎవరైనా తెలిసిన వారి ప్రమేయం ఉందా? అన్న కోణంలోనూ దర్యాప్తు సాగుతున్నట్లు తెలుస్తోంది. నాలుగైదు రోజుల్లో ఈ కేసు దర్యాప్తు ఓ కొలిక్కి వచ్చే అవకాశముంది.

# మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

నీలగిరివార్త /అక్టోబర్ 9/నల్గొండజిల్లా ప్రతినిధి :శంకర్



మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డల ఆత్మగౌరవంతో పాటు ఆటాపాటల సాంస్కృతిక వైభవాన్ని బతుకమ్మ పండుగ చాటి చెబుతుందన్నారు. పువ్వులనే దేవతగా కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల బతుకమ్మ పండుగ, దేశంలోని అన్ని సాంప్రదాయ పండుగల్లో ప్రత్యేకమైనదని అన్నారు. తెలంగాణ జీవన విధానానికి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సామాజిక సంస్కృతికి దర్పణంగా నిలిచే బతుకమ్మ పండుగ, తెలంగాణ ప్రజల జీవితంలో భాగమైందని తెలిపారు.ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై, సద్దుల బతుకమ్మతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సందడి నెలకొంటుందన్నారు. పిల్లాపాపలతో ఒకచోట కూడి, ఆటాపాటలతో, ఆడపడుచులు బతుకమ్మను కొలిచి మొక్కుతారని అన్నారు. తెలంగాణ తొలి ప్రభుత్వం బతుకమ్మ పండుగకు రాష్ట్ర పండుగ హోదానివ్వడమే కాకుండా, ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసే సాంప్రదాయాన్ని అమలు చేసిందని నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు

# ఎస్ పి ఆర్ కిడ్స్ పాఠశాలలో దసరా ముందస్తు వేడుకలు

## అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఎస్ పి ఆర్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం దసరా ముందస్తు వేడుకలలో భాగంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నారులు అందమైన రంగురంగుల పువ్వులతో పేర్చిన బతుకమ్మలను తీసుకువచ్చి సాంప్రదాయబద్ధంగా ఆడి పాడారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో దసరాకు ముందు చిన్నారులతే పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అత్యద్భుతంగా చిన్నారులతో నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ సిహెచ్ లింగం, ప్రిన్సిపాల్ సునీత అన్న ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగలు సంస్కృతి సాంప్రదాయాలను చిన్నారులకు తెలియజేప్పేందుకు బతకమ్మ స్పెషల్ ఈవెంట్ గా కొనసాగిస్తామని తెలిపారు. తెలంగాణలో అత్యంత పువ్వుల పండుగ తెలియజేస్తూ పల్లెలు ముదులుకొని పట్టణాల వరకు 9 రోజులు రోజొక్క పేరుతో పువ్వులతో గౌరమ్మను చేర్చి నిర్వహించే గొప్ప పువ్వుల పండగ బతకమ్మ అని అన్నారు. చిన్నారులు సైతం ఎంతో ఇష్టంగా ఆడే బతుకమ్మను తల్లిదండ్రులు సైతం ఎంతో ఆనందాలను గొలుపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనగా ఉత్తమ బతుకమ్మలను గుర్తించి ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులను అందించేందుకు గుర్తించినట్లు తెలిపారు .






# లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో దసరా ముందస్తు సంబరాలు

## తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే పండగ బతుకమ్మ

## బతుకమ్మలతో చిన్నారులు ఆడి పాడి

దేవరకొండ నీలగిరి వార్త

విజయదశమి ముందస్తు వేడుకలలో భాగంగా దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో శుక్రవారం ముందస్తు దసరా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తీరక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి అందంగా ముస్తాబు చేసి పాఠశాలకు తీసుకురాగా విద్యార్థినులతో కలిసి ఉపాధ్యాయునిలు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఆధ్యాంతం సరదాగా సాగిన ఈ ముందస్తు బతుకమ్మ వేడుకలలో చిన్నారుల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. బతుకమ్మ పాటలతో ఒకవైపు, అందంగా పేర్చిన బతుకమ్మలు మరోవైపు చిన్నారులు సాంప్రదాయ దుస్తులలో బతుకమ్మను కొలుస్తూ పాడిన పాట ఆట పాట ముచ్చట గొలిపింది. ఈ సందర్భంగా చెరుపల్లి రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండగలలో బతుకమ్మ ఒకటని చిన్నారులకు బతుకమ్మ సంస్కృతిని తెలంగాణ సంస్కృతిని బతకమ్మ పండగ విశిష్టతను తెలియజేయడం కోసం ప్రతి సంవత్సరం పాఠశాలలో చిన్నారులతో బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు సైతం అందంగా పేర్చిన బతుకమ్మలతో ముచ్చట గొల్పి ముచ్చట గొలిపారు. తల్లిదండ్రులు సైతం చిన్నారుల బతుకమ్మ తయారు, బతుకమ్మ ఆడిన తీరును చూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# దుబ్బగూడెం ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

నీలగిరివార్త /అక్టోబర్ 9/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

తెలంగాణ రాష్టంలో బతుకమ్మ సంబురాలు అక్టోబర్ 10నుండి ప్రారంభం కానుండగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు విజయదశమి సెలవులు ప్రకటించగా ఒకరోజు ముందుగానే శుక్రవారం మాడ్గులపల్లి మండలం దుబ్బాగుడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ మరియు పాఠశాల అధ్యాపకులు కలిసి విద్యార్థులతో బతుకమ్మ సంబురాలు నిరహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పోరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, చెరుకు మమత, యాతం లలిత పాల్గొన్నారు.



# బతుకమ్మ ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు:

## సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్

**నీలగిరి వార్త/ అక్టోబర్ 9 / నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్**

శనివారం నుండి జరిగే బతుకమ్మ ఉత్సవాలకు వేములపల్లి గ్రామ పరిధిలో పూర్తి స్థాయిలో స్థలాల శుభ్రంపరిచే కార్యక్రమం చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో ప్రాముఖ్యత పొందిన బతుకమ్మ, దసరా ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం, గ్రామస్థాయిలోని అధికారులు నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో స్థానికంగా బతుకమ్మ ఆడే మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్థలాల సుభ్రపరిచే కార్యక్రమం చూసుకుంటున్నట్టు తెలిపారు. శనివారం నుండి జరిగే బతుకమ్మ ఉత్సవాలను మహిళలు భక్తిశ్రద్ధలత. నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంగర్ల వినోద్,పగడాల చందు, స్థానికులు పాల్గొన్నారు.



## ఇంటెక్ నల్గొండ జిల్లా చాప్టర్ కు పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్టులు

**దేవరకొండ నీలగిరి వార్త**

భారతీయ జాతీయ కళా సంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇన్ టాక్) నల్లగొండ జిల్లా కన్వీనర్ లయన్ సముద్రాల ధనంజయ ఎన్నికై మొట్టమొదటిసారి దేవరకొండకు విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆయన కు దేవరకొండ జర్నలిస్టులు పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ముసిని అంజన్ మాట్లాడుతూ సముద్రాల ధనంజయ ఇన్ టాక్ కన్వీనర్ గా ఎన్నిక కావడం దేవరకొండ కే గర్వకారణమని తెలిపారు. వారసత్వ సంస్కృతిక పరిరక్షణ బలోపేతం చేయడంతో పాటు దేవరకొండ ఖిల్లా దుర్గం చారిత్రక విషయాలను ఆయన ఆధ్వర్యంలో వెలుగులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలోని చారిత్రక సాంస్కృతిక వారసత్వ కళా పరిరక్షణకు ఆయన మరింత కృషి చేయాలని మరిన్ని చారిత్రక ప్రదేశాలను వెలులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పగిడిమర్రి యాదగిరి బత్తుల సురేష్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జనసేన స్థానిక సంస్థల 'నిర్వాహక దళ్' సభ్యుడిగా విత్తం నాని నియామకం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జనసేన పార్టీ అధిష్టానం కీలక కో-ఆర్డినేషన్ కమిటీల నియామకాన్ని చేపట్టింది. పార్లమెంట్ స్థాయి కమిటీ, స్థానిక సంస్థల ఎన్నికల కమిటీల పేరుతో ఐదుగురు సమన్వయకర్తలు, 32 మంది సభ్యులతో కూడిన 'నిర్వాహక దళ్', అలాగే మరో ఐదుగురితో సపోర్ట్ టీమ్‌ను నియమిస్తూ కమిటీల వివరాలను వెల్లడించింది.ఈ నియామకాల్లో భాగంగా కొవ్వూరు నియోజకవర్గం, తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు విత్తం వీర వెంకట సత్యనారాయణ (నాని) కు కీలక బాధ్యత దక్కింది. ఆయనను 32 మందితో కూడిన




'నిర్వాహక దళ్' సభ్యునిగా పార్టీ అధిష్టానం నియమించింది.ఇటీవల జనసేన పార్టీ అధిష్టానం పార్టీ పదవులతో పాటు ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారి నుంచి దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. ఆ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం మరియు స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా అధిష్టానం ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.స్థానిక సంస్థల కో-ఆర్డినేషన్ నిర్వాహక దళ్ సభ్యుడిగా విత్తం నాని నియమితులవ్వడం పట్ల కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు జనసైనికులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

### చెడు వ్యసనాలకు, సైబర్ మోసాలకు, సోషల్ మీడియాపై,మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందంచే అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రేమ పేరుతో జరిగే మోసాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, మైనర్లపై జరిగే నేరాలు, మహిళల భద్రత, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, తెలియని వ్యక్తులను నమ్మి మోసపోవద్దని, మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల సూచనలు పాటిస్తూ ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని, చిన్న తప్పిదాలు కూడా భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, వారి బృందం పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు. షీ టీమ్ విధులు, మహిళల భద్రత, పోక్సో చట్టం, మైనర్లపై జరిగే నేరాల గురించి డబ్ల్యూపీసీ సౌజన్య వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, సైబర్ నేరాల ఫిర్యాదులకు 1930, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారానికి 1908, మహిళల భద్రత కోసం షీ టీమ్ నంబర్ 8712686094 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ..





### ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

### పూల బతుకమ్మలతో సందడిగా మారిన పాఠశాల ప్రాంగణం

### సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలి: నల్గొండ జిల్లా డిటిడిఓ కమలాకర్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం నాడు బతుకమ్మ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా డిటిడిఓ కమలాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు, మహిళా బోధనా సిబ్బంది కలిసి వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థినుల పాటలు, పూల బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా జిల్లా డిటిడిఓ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు.విద్యార్థినులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆమె సూచించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఐక్యతాభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని అలవర్చుతాయని తెలిపారు.విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని భావితరాలకు అందిస్తూ, సంప్రదాయాలను కాపాడుకోవాలనే సందేశాన్ని ఈ ముందస్తు బతుకమ్మ వేడుకలు చాటిచెప్పాయి. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల హెచ్ఎం ఏ. కవిత, హెచ్ డబ్ల్యు ఓ శేఖర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ పంగిడిలో అంగన్వాడీ కార్యకర్తలకు ఘన సత్కారం

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామ స్వర్ణ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం ,జపా నాయకుడు పెరుగు పోతురాజు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలను ఘనంగా సత్కరించారు. ఐ.పంగిడి, దేచర్ల గ్రామాల్లోని చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ఒక తల్లిలా నిరంతరం సేవలు అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో క్షేత్రస్థాయిలో అంగన్వాడీలు అందిస్తున్న పోషకాహార, ఆరోగ్య సేవలు ఎంతో విలువైనవని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా విచ్చేసిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలను పూలమాలలు వేసి, దుశ్శాలువాలతో సత్కరించి, స్వీట్ బాక్సులు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం కూటమి నాయకులు అంగన్వాడీ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, విధుల నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అంగన్వాడీ టీచర్లు తమ సుదీర్ఘకాల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. గత 18 సంవత్సరాల నుంచి తమకు నెలకు రూ.10, వేలు మాత్రమే వేతనంగా ఇస్తున్నారని, ప్రస్తుత పెరిగిన నిత్యావసరాల ధరలు, కుటుంబ పోషణ వ్యయం దృష్ట్యా ఈ మొత్తం ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా తమ వేతనాలు పెరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేయాలని నాయకులను కోరారు.ఇంతటి సుదీర్ఘ కాలంలో తమ సేవలను ప్రత్యేకంగా గుర్తించి, సమాజంలో ఇంత గౌరవప్రదమైన రీతిలో ఆత్మీయంగా సత్కరించడం పట్ల అంగనాడీ టీచర్లు,



ఆయాలు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. తమ కష్టాన్ని గుర్తించి ప్రోత్సహించినందుకు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఏఎంసీ డైరెక్టర్లు కొప్పాక విజయ్ కుమార్, జొన్న బాలకృష్ణ బొల్లా నాగు, పాలడుగుల శ్రీనివాస్ వాసిరెడ్డి వేంకటేష్, పెరుగు శివ, కామన బుల్లి రాజు, కామన రవి, తాతారావు, కంచుమర్తి బాలశంకరరావు పంతులు, గోవిందు , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దకడబూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలిలిసిపిఐ

**పెద్దకడబూర్ నీలగిరి వార్త పూర్ణచంద్ర రిపోర్టర్( అక్టోబర్: 9**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద కడుబూరు మండలాన్ని కరువు మండలాన్నిగా ప్రకటించాలని డ్రైనేజ్ వీధిలైట్లు బోర్లు సమస్యలు పై కర్నూలు జిల్లా జయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ మాట్లాడుతూ
ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ కారణంగా కర్నూలు జిల్లాలో సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతు తీవ్రంగా నష్టపోయారని పెద్దకడబూరు మండలాలన్నీ కరువు మండలాలుగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని రైతుల తీవ్రంగా నష్టపోయారని ముఖ్యంగా పత్తి, వేరుశనగ, టమాట, కంది, ఉల్లి, మిరప, ఆముదం, తదితర పంటల రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేశారని అయితే సరైన సమయానికి వర్షాలు పడక పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని చేతికి రాని దుస్థితి నెలకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే డ్రైనేజీల సమస్యలు వీధిలైట్లు సమస్యలు బోర్ల సమస్యలపై ఎంపీడీవో నిర్లక్ష్యత వహిస్తున్నారని కర్నూల్ జిల్లా జెసి గారికి విన్నవించడం జరిగింది ఈ విషయం పైన ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కరించే విధంగా అధికారులకు విన్నవించడం జరిగింది పెద్దకడబూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శిలు కుమ్మరి చంద్ర చేదు నాగరాజు ఖఅఎట వీరేష్ కల్వకుంట విరేష్ ఆంజనేయ బాబు హుస్సేన్ భాష నరసింహులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## రాజమహేంద్రవరం ఎస్.ఆర్ ప్రైమ్ విద్యాసంస్థల్లో కన్నులపండువగా బతుకమ్మ సంబరాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



రాజమహేంద్రవరంలోని ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్ మరియు కాలేజీ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగాయి. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపక బృందం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జి మురళీధర్, ఏ.జి.ఎమ్. డి.గిరి, ప్రిన్సిపాల్ సత్యవేణి, మురళీ వెంకటేశ్వరరావు మరియు జగన్నాథంల నేతృత్వంలో ఎంతో బాధ్యతాయుతంగా, ఘనంగా నిర్వహించారు.ఈ సంబరాలలో ప్రధానంగా విద్యార్థినులు వేసిన అమ్మవారి శక్తి వేషధారణలు, వివిధ రకాల రంగురంగుల సహజ సిద్ధమైన పూలతో అందంగా పేర్చిన అతి పెద్ద బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంప్రదాయ దుస్తులతో ముస్తాబైన విద్యార్థినులు ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మ చుట్టూ చేరి పాటలు పాడుతూ, కోలాటాలు మరియు జానపద నృత్యాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు.విద్యార్థుల్లో చదువుతో పాటు మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహన, గౌరవం పెంపొందించేందుకే ప్రతి ఏటా ఇలాంటి పండుగ వేడుకలను క్యాంపస్‌లో నిర్వహిస్తున్నామని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ప్రకృతిని పూజించే బతుకమ్మ పండుగ ఐక్యమత్యానికి, ఆడపడుచుల ఆత్మీయతకు నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలతో విద్యాసంస్థ అంతా పండుగ వాతావరణం సంతరించుకోగా, ఈ వేడుకలు అందరినీ ఎంతగానో అలరించాయి.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. అభివృద్ధికి సమిష్టి కృషి!

పెద్దకడబూరులో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు ప్రజల వినతులు.. సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

ప్రజలతో మమేకమైన మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి

హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాఘవేంద్ర రెడ్డి.. ప్రజా సమస్యలు, విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి





**పెద్దకడబూరు, అక్టోబర్ 9:**

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వడం, ద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందేలా చూడటమే లక్ష్యంగా పెద్దకడబూరు మండలంలో శు క్రవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేయగా, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ప్రజా సమస్యలపై దృష్టి సారించారు.

### ప్రజల అర్జీల స్వీకరణ.. పరిష్కారానికి అధికార యంత్రాంగం కదలిక!

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఒక్క నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం నియోజకవర్గంలో మూడో విడత పర్యటన నిర్వహించారు. పెద్దకడబూరు మండల కేంద్రంలోని చంద్రమ్మ భవనంలో ఏర్పాటు చేసిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు రెవెన్యూ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, రహదారుల నిర్మాణం, విద్యుత్, పారిశుధ్యం, గృహ వసతి, పింఛన్లు తదితర అంశాలపై తమ వినతులను అధికారులకు అందజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్, అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు పంపించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన పరిస్థితి లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో అర్జీలపై స్పందించాలని, సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

### ప్రజల మధ్యకు రాఘవేంద్ర రెడ్డి, నరవ రమాకాంత్ రెడ్డి!

మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి పెద్దకడబూరు ప్రాంత ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఇబ్బందులను తెలుసుకోవడం, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారానికి అవసరమైన సమన్వయం చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. పెద్దకడబూరు పట్టణంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో రాఘవేంద్ర రెడ్డి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, అర్జీలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అదేవిధంగా నరవ రమాకాంత్ రెడ్డి కూడా ప్రజా సమస్యలు, స్థానిక అవసరాలపై దృష్టి సారిస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిచ్చారు. ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి చేరడంతో పాటు, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునేలా సమన్వయం చేయడం కీలకమనే అంశానికి ఈ కార్యక్రమం ప్రాధాన్యతనిచ్చింది.

### హైస్కూల్ తనిఖీ.. విద్యార్థుల భవిష్యత్తుపై రాఘవేంద్ర రెడ్డి ఆరా!

ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు విద్యారంగ అభివృద్ధిపైనా రాఘవేంద్ర రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. పెద్దకడబూరు పట్టణంలోని హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల పరిసరాల పరిస్థితులు, విద్యా ప్రమాణాలను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అంశాలపై ఆరా తీస్తూ, పాఠశాలల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పించాల్సిన ఆవశ్యకతను ప్రాధాన్యంగా గుర్తించారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండటం, విద్యా ప్రమాణాలు మెరుగుపడటం భావితరాల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమని ఈ పర్యటన స్పష్టం చేసింది.

### ప్రజా సంక్షేమం.. అభివృద్ధి.. విద్యాభివృద్ధే ప్రాధాన్యత!

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, విద్యారంగ పురోగతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించడం, అధికారుల ద్వారా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలపై దృష్టి సారించడం వంటి అంశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అర్జీల పరిష్కారానికి అధికారులను ఆదేశించడం, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు పాఠశాలను సందర్శించడం, టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి ప్రజా సమస్యలు, గ్రామీణ అభివృద్ధిపై దృష్టి సారించడం ఈ కార్యక్రమంలోని ముఖ్యాంశాలుగా నిలిచాయి.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం, వారి సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపించడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడటంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఈ పర్యటన మరోసారి చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో ఆర్డీవో అరుణ దేవి, , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బజారి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సత్యవతి, మండల అధ్యక్షుడు బసలదొడ్డి మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి రామాంజులు, దిడ్డికట్టిమల్లికార్జున బొగ్గుల తిక్కన్న సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు చిన్నకడబూరు నరసన్న ఎస్సీ సెల్ అధ్యక్షుడు విజయ్, కోడిగుడ్ల యేసేబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి. ఆయా పోస్టులకు అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగలరు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నిలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని ఐ సి డి ఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న 102 అంగన్వాడీ టీచర్లు పోస్టులు, 162 అంగన్వాడీ ఆయా పోస్టులకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు.కోడంగల్ ప్రాజెక్టు లో అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు 13, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు 31, మర్పల్లి అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు 21, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు 14, పరిగి ప్రాజెక్టు లో అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు 27, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు 78, తాండూర్ ప్రాజెక్టు లో అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు 23, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు 28 ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా వికారాబాద్ ప్రాజెక్టులో అంగన్వాడీ టీచర్ల పోస్ట్ ఖాళీలు 18, అంగన్వాడీ ఆయా పోస్ట్ ఖాళీలు 11 ఉన్నట్లు ఆయన తెలిపారు. అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ ఆయా పోస్టులకు సంబంధించిన అర్హతలు, వయోపరిమితి, స్థానికత, రిజర్వేషన్లు, ఎంపిక విధానం, నిబంధనలు ఇతర పూర్తి వివరాలు డీసీ .టీజీ .నైస్ .ఇన్ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.అంగన్వాడి కేంద్రంనకు కేటాయించిన రిజర్వేషన్ ప్రకారం,ఆ రిజర్వేషన్ కు సంబంధించిన మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 10 నుండి 24 సాయంత్రం 5 గంటల వరకు ://డీసీ .టీజీ .నైస్ .ఇన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి కలెక్టర్ తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తు చేసిన అభ్యర్థులు, సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అక్టోబర్ 26 నుండి నవంబర్ 1 వరకు కార్యాలయ పనివేళలలో తమ దరఖాస్తుతో పాటు అవసరమైన ధృవీకరణ పత్రాలు గెజిటెడ్ అధికారితో ధృవీకరించిన జిరాక్స్ ప్రతులను సమర్పించాలని, కేవలం ఆన్లైన్ ద్వారా సమర్పించిన దరఖాస్తులు మాత్రమే పరిగణనలోకి తీసుకోబడుతుందని ఆయన తెలిపారు.ఈ నియామక ప్రక్రియకు సంబంధించిన నోటిఫికేషన్ను రద్దు చేయుటకు, సవరించుటకు, మార్పులు చేయుటకు లేదా అవసరమైన సూచనలు జారీ చేయుటకు జిల్లా కలెక్టర్ ఒ చైర్మన్, కు పూర్తి అధికారం ఉంటుందని,ఏదైనా సమాచారం కోసం సంబంధిత చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారిని సంప్రదించాల్సిందిగా కలెక్టర్ తెలిపారు.

??

# ఐలు అధిక్షకులపై దాడికి ఖండన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ అఖిల భారత అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది వికాస్ రంజన్ భట్టాచార్య నివాసంపై గురువారం తెల్లవారుజామున కోల్‌కతాలో జరిగిన దాడిని కొవ్వూరు ఐలు సంఘం ప్రెసిడెంట్ ఎన్.వి. సుబ్బారావు , జిల్లా జాయింట్ సెక్రటరీ, కొవ్వూరు టౌన్ జనరల్ సెక్రటరీ మరియు స్టేట్ మెంబర్ పి.వి.పి. లక్ష్మి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శు క్రవారంఒక ప్రకటన విడుదల చేశారు.ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలియజేసే హక్కును ఉపయోగించుకునే వారిని ధైర్యంగా స్వరం వినిపిస్తున్న గొంతును అణిచివేయడానికి కొందరు ఈ దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. న్యాయవాదులపై ఇటీవల దేశవ్యాప్తంగా దాడులు ఎక్కువవుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వృత్తిపరమైన ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యతలను నిర్వహిస్తున్న న్యాయవాదులను బెదిరించే ధోరణులు అత్యంత ఆందోళనకరమైనవిగా స్పష్టం చేశారు.న్యాయవాదులపై జరిగిన దాడులకు సంబంధించి ప్రతీ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సర్ లో అర్హులైన ప్రతి ఓటర్ల పేరు నమోదు

## తహసిల్దార్ ఎం. దుర్గాప్రసాద్ వెల్లడి

**కొవ్వురు: కొవ్వూరు (ఎస్.సి)**

అసెంబ్లీ నియోజకవర్గం నెం. 54 పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని కొవ్వూరు తహసిల్దార్ ఎం. దుర్గాప్రసాద్ తెలిపారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని గౌతమి నగర్ లో సిబ్బందితో పాల్గొని ఓటర్ల జాబితా పరిశీలనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ ప్రారంభ సమయానికి నియోజకవర్గంలో మొత్తం 1 లక్ష 84 వేల ,859 మంది ఓటర్లు ఉండగా, క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా ఏఎస్డిడి జాబితా కింద పలు తొలగింపులను గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో మరణించిన వారు 6,289 మంది, శాశ్వతంగా బదిలీ అయిన వారు 2,199 మంది, రెండు లేదా అంతకంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉన్న డబుల్ ఎంట్రీస్ 2,025 మంది, అలాగే ఆచూకీ తెలియని వారు 566 మంది ఉన్నట్లు మొత్తం 11,093 ఓట్లను గుర్తించినట్లు వివరించారు. ఈ వివరాల ఆధారంగా మిగిలిన 173,766 మంది ఓటర్లతో కూడిన ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 31, 2026 నాటికి ప్రచురించడం జరిగిందని ఆయన తెలిపారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితాలో నమోదు కాకుండా ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో సెప్టెంబర్ 8, 2026 గురువారం నుండి నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధికారులందరూ బి.ఎల్.ఏ.లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రీ-వెరిఫికేషన్ చేపడుతున్నట్లు తహసిల్దార్ ఎం. దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. సంబంధిత పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన బూత్ స్థాయి ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించి ఏ.ఎస్.డి.డి. జాబితాలను చదివి వినిపిస్తున్నామని, అర్హులైన ఓటర్లు ఎవరైనా ఉంటే వారిచే వెంటనే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేయించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు మరియు ఓటర్లు ఈ జాబితాలను పరిశీలించుకుని, ఒకవేళ అర్హులైన ఓటర్ల పేర్లు ఏవైనా జాబితాలో లేకపోతే వెంటనే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకుని తమ ఓట్లను పునరుద్ధరించుకోవాలని ఆయన పేరుపేరునా విజ్ఞప్తి చేశారు



# యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు: రైతులకు 48 గంటల్లో పంపిణీ -- ఏడీఏ శ్రీనివాసరావు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు- రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన డిజిటల్ విధానాన్ని తీసుకువస్తోందని కొవ్వూరు వ్యవసాయ శాఖ ఏడీ సీహెచ్. శ్రీనివాసరావు తెలిపారు. కొత్తగా రాబోతున్న 'ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్' యాప్ ద్వారా రైతులు తమకు కావలసిన ఎరువులను సెల్ఫోన్లోనే బుక్ చేసుకుని, 48 గంటల వ్యవధిలో సమీప సొసైటీ లేదా డీలర్ వద్ద నుంచి పొందే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

శుక్రవారం కొవ్వూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎరువుల డీలర్లు, సొసైటీ ప్రతినిధులు, రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఈ నూతన యాప్‌పై అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ నూతన విధానం త్వరలోనే భారతదేశమంతటా అమలుకానుందని, అందులో భాగంగానే మన రాష్ట్రంలోనూ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.శిక్షణా కార్యక్రమంలో ఉండ్రాజవరం మండల వ్యవసాయ అధికారి బి. రాజారావు మాట్లాడుతూ, వివిధ పంటలకు శాస్త్రవేత్తలు నిర్ధారించిన మోతాదులో ఎరువులను ఒకేసారి పొందే సౌలభ్యం ఈ యాప్ ద్వారా కలుగుతుందని చెప్పారు. సొంత భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులు కూడా తమ వివరాలు, పంటల వివరాలను యాప్‌లో నమోదు చేసుకుని, డిజిటల్‌గా వచ్చే క్యూఆర్ కోడ్ ద్వారా సొసైటీ లేదా డీలర్ దగ్గరికి వెళ్లి ఎరువులు పొందవచ్చని వివరించారు. అలాగే రైతులు తమ పొలాల సర్వే నంబర్ల ఆధారంగా రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడీ) తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి మండలాల వ్యవసాయ అధికారులు గంగాధర్, వేణుగోపాల్, రుచిత, విస్తరణ అధికారులు మరియు పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



# గవర్నర్ కోటాలో బీసీ ల తరపున అభ్యర్థికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గవర్నర్ కోటాలో సామాజిక సేవకుడు గుజ్జ సత్యంకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ .అండ్ .బి గెస్ట్ హౌస్లో విలేకరులతో మాట్లాడారు. టెక్నో స్కూల్, హోమియో ద్వారా ప్రజలకు సేవలను అందిస్తున్న సత్యం కు ఈసారి బీసీల తరపున ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలన్నారు. బీసీల సంక్షేమం కోసం ఆయన జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేస్తున్నారని, ప్రతినిత్యం బీసీల మంచి కోరుకునే వ్యక్తి అని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజల మనిషిగా పేరున్న సత్యంను మండలికి పంపిస్తే బీసీలకు మేలు జరుగుతుందన్నారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు వెంకట రాములు, వెంకన్న, రాజేందర్, దినేష్, సంగాగౌడ్, పెంటయ్య, లింగమయ్య, సురేందర్, మహమ్మద్ ఖాసీం, భూపతి, రాజు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో దివ్యాంగుడి విజ్ఞప్తికి స్పందించి బ్యాటరీ వాహనం అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజావాణి కార్యక్రమంలో బిచ్కుంద మండలానికి చెందిన దివ్యాంగుడు గండ మల్లా గంగాధర్, చేసిన విజ్ఞప్తికి స్పందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ సమీపంలో ఆయనకు బ్యాటరీ విల్ చైర్ అందజేశారు.
ప్రజావాణికి వచ్చిన దివ్యాంగుడు తన ఇబ్బందులను జిల్లా కలెక్టర్కు వివరించి, తన రోజువారీ అవసరాలకు, జీవనోపాధికి ఉపయోగపడేలా బ్యాటరీ వాహనం అందించాలని కోరారు. ఆయన పరిస్థితిని సానుకూలంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, మరుసటి రోజు కలెక్టరేట్కు పిలిపించి బ్యాటరీ వాహనాన్ని అందజేశారు.ప్రజల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని, అర్హులైన వారికి అవసరమైన సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి డి డబ్ల్యుఓ వెంకటేష్, పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనంలో గుడ్డు మాయం

## పట్టించుకోని అధికారులు!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో గుడ్డు అందించాల్సి ఉండగా, జిల్లా కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో గలప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో గుడ్డు పంపిణీ చేయడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గత కొంతకాలంగా గుడ్డు అందించకుండా కాలయాపన చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు, మధ్యాహ్న భోజన నిర్వహకులు, పాఠశాల ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాల్సి ఉండగా, గుడ్డు ఎందుకు పంపిణీ చేయడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై ఎంఈఓ ఎల్లయ్యను ఫోన్లో సంప్రదించగా, సమస్యపై స్పందిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు సక్రమంగా మధ్యాహ్న భోజనం అందేలా విద్యాధికారులు పర్యవేక్షించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.





# యాసంగి సాగు ప్రణాళికను పకడ్బందీగా రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి






## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

యాసంగి సాగు ప్రణాళిక, నీటి సంరక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలిరైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ రూపొందించాలిరాష్ట్రంలో ప్రస్తుత వర్షపాత పరిస్థితులు, వానాకాలం పంటల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని యాసంగి సాగు ప్రణాళికను పకడ్బందీగా రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన దృశ్యమాధ్యమ సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడనున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని దూరదర్శన్తో పాటు ఇతర టెలివిజన్ మాధ్యమాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. రైతులు, అధికారులు జిల్లాలోని రైతు వేదికల వద్ద పాల్గొనేలా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ రూపొందించిన కరువు మార్గదర్శకాలకు అనుగుణంగా వర్షపాతం, పంటల పరిస్థితులు, నీటి లభ్యత తదితర అంశాలపై సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తూ, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిగణనలోకి తీసుకొని పంటల ఎంపికపై రైతులకు తగిన మార్గనిర్దేశం చేయాలని తెలిపారు.రాబోయే తొమ్మిది నెలల పాటు నీటి లభ్యతకు సంబంధించిన సవాళ్లను ఎదుర్కొనేందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నీటి సంరక్షణ పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రాల్లో నీటి గుంటల నిర్మాణం, ఇంకుడు కుంటల ఏర్పాటు, భూగర్భ జలాల పునరుద్ధరణ, బోరుబావుల పునర్భరణ, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులను గుర్తించి అమలు చేయాలన్నారు.వచ్చే వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు నీటి వనరులను సంరక్షించడం, భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించడం లక్ష్యంగా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఈ పనుల ద్వారా గ్రామాల్లో శాశ్వత ఆస్తుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు.
రైతులకు పంటల ఎంపికపై అవగాహన కల్పించడం, నీటి వనరులను సమర్థవంతంగా వినియో గించడం, నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయడం ద్వారా కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.
ఈ దృశ్యమాధ్యమ సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే పోలీసుల పరమ ధ్యేయం.

## వరంగల్ సీపీ ఎన్. శ్వేతా ఐపీఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వార్షిక తనిఖీలో భాగంగా, ముల్కనూరు పోలీస్ స్టేషన్ను శుక్రవారం తనిఖీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా, ఐపీఎస్. ఎస్సై ఎమ్.రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని వివిధ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ గారు క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి, గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న చిన్న సమస్యలకు కూడా పోలీసులనే ఆశ్రయిస్తారని అలాంటి సమయంలో వారికి సరైన న్యాయం చేసి వారి మెప్పును పొందాలని, ప్రజలకు సేవ చేయటం పోలీసులకు దక్కిన గౌరవమని, ప్రజాసేవే పోలీసుల పరమ ధ్యేయం అని తెలిపారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా పనిచేయాలని సీపీ సూచించారు. అనంతరము కమిషనర్ స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటారు.
ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సి ఐ కె శ్రీను, ముల్కనూరు ఎస్సై ఎమ్. రాజు, వంగర ఎస్సై దివ్య తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# ఉర్సు చెరువులో బుడ్డమ్మ నిమర్జనం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఉర్సు చెరువు వద్ద బొడ్డెమ్మ ను నిమజ్జనం చేసే ముందు పాట పాడుకుంటూ ఆడుకుంటున్న మహిళలతో 40 డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి బొడ్డెమ్మ నిమజ్జన సందర్భంగా వరంగల్ మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసి పారిశుద్ధ కార్మికులచే గ్రౌండ్ను శుభ్రపరిచారు మరుపల్లి రవి మాట్లాడుతూ మహిళలకు ఎంతో ప్రాముఖ్యమైన బతుకమ్మ పండుగ సందర్భంగా బొడ్డెమ్మను పేర్చి తమ ఇళ్ళ ముందు పాటలు పాడుకుంటూ చివరి రోజున ఉర్సు చెరువులో నిమజ్జనం చేయడం సాంప్రదాయం ఇట్టి సాంప్రదాయాన్ని ప్రతి సంవత్సరం కొనసాగించాలని ఆయన మహిళాలను కోరారు.



# నాగన్న గారి బావి పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలోని నాగన్న గారి బావిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించి, అక్కడి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. బావి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాగన్న గారి బావి పరిసరాల్లో ఎలాంటి అపరిశుభ్రతకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బావి పరిసరాల్లో ఆహార పదార్థాలను వినియోగించకుండా తగిన చర్యలు చేపట్టాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని ఆదేశించారు. పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో ప్రవీణ్, మండల స్పెషల్ ఆఫీసర్ సురేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కేంద్ర ఎన్నికల కమిషన్ తక్షణమే తప్పుకోవాలి.

## బిఆర్ఎస్ పార్లమెంటరి పార్టీ ఫ్లోర్ లీడర్ ఎంపీ రవిచంద్ర డిమాండ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం బిఆర్ఎస్ ప్రముఖులతో కలిసి తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ దేశం లో ఏం జరుగుతుందో అందరూ చూస్తున్నారు అని పేర్కొన్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ తక్షణమే తప్పుకోవాలని బీ ఆర్ ఎస్ డిమాండ్ చేస్తున్నది అని తెలిపారు.స్వంతంత్ర ప్రతిపత్తి గల సంస్థ ఒక పార్టీ కి ఊడిగం చేస్తోంది అని 14 సార్లు సీ ఈ సీ నిర్ణయాల తో సహా కమిషనర్లు విభేదించారు అని తెలియజేసారు.సీ ఈ సీ ఓ ప్రైవేటు సంస్థ ను పెట్టుకుని ఓట్లను విచ్చలవిడిగా తొలగించారు అని కండించారు .దీని బట్టే సీఈసీ పని తీరు ఎంత పేలవమో తెలుస్తోంది,తొలగించిన ఓటర్లు తర్వాత అర్హతలు చూపించినా తిరిగి జాబితా లో చేర్చకపోవడం ఏమిటీ అని ప్రశ్నించారు.రోగికి డాక్టరే విషమిచ్చి చంపినట్టు సీఈసీ దేశ పౌరులను ఓట్లకు దూరం చేశారు అని మండిపడ్డారు.జ్ఞానేశ్వర్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని,తొలగించిన ఓటర్ల పై సమగ్ర విచారణ చేపట్టాలని,ఫారం 7 పేరిట చేస్తున్న దరఖాస్తుల పై విచారణ జరగాలని,ఈ వీ ఎం ల పై వస్తున్న అనుమానాలను నివృత్తి చేయాలని వారు మీడియా సమావేశం ద్వారా డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు ,ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ షాపులు, ఆర్ఎంపీ క్లినిక్‌లలో తనిఖీలు

### నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

### డ్రగ్స్ ఇన్స్పెక్టర్. క్రాంతి కుమార్

### నవాబుపేట్ మండల ఎస్సై. కె .గిరి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ మెడికల్ షాపులు, ఆర్ఎంపీ క్లినిక్‌లలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ నవాబుపేట్ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ కె గిరి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మందుల విక్రయాలకు సంబంధించిన అనుమతులు, ఔషధాల నిల్వ, విక్రయ రికార్డులు సంబంధిత నిబంధనలను పరిశీలించారు. సంబంధిత అనుమతులు లేకుండా మందులు విక్రయించడం, నిషేధిత లేదా అనధికారిక ఔషధాలను నిల్వ ఉంచడం, వైద్యుల ప్రిస్క్రిప్షన్ అవసరమైన మందులను నిబంధనలకు విరుద్ధంగా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడవద్దని నిర్వాహకులకు సూచించారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఔషధ చట్టాలు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతులు లేని మందుల విక్రయాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తిస్తే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.లిప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం -- ఔషధాల విక్రయంలో నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత.






# ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలి. .

## . మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

## . తారా మల్టిస్పెషాలిటీ చిల్డ్రన్స్ ఆసుపత్రి ప్రారంభించిన మంత్రి






**తుర్కయాంజల్ నీలగిరి వార్త (అక్టోబర్ 10):**

తూర్కయంజాల్ బ్రాహ్మణపల్లి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన తారా మల్టిస్పెషాలిటీ చిల్డ్రన్స్ ఆసుపత్రినీ తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రాఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెలా రాజేందర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలు నాయక్, అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ, కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రోడ్ల కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ఎమ్మెల్సి గోరేటి వెంకన్న, ఎమ్మెల్సి ఎలిగంటి సత్యం, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్, డిజి నర్సింహా రావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి లు పాల్గొని ఆసుపత్రిలోని వివిధ విభాగాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో తూర్కయంజాల్ లో 'తారా మల్టిస్పెషాలిటీ చిల్డ్రన్స్ ఆసుపత్రినీ ఘనంగా ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించి లాభాపేక్షతో కాకుండా సేవా గుణంతో ప్రజలకు వైద్యం చేయాలనీ సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం, దేవరకొండ, కల్వకుర్తి, మునుగోడు, అచ్చంపేట నియోజకవర్గాల ప్రజలకు మా ఆసుపత్రి అందుబాటులో ఉంటుందనీ చెప్పారు. "సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో నాణ్యమైన వైద్యం అందించడమే మా ప్రధాన లక్ష్యం. తార మల్టిస్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా ప్రతి ఒక్కరికీ మెరుగైన ఆరోగ్య సేవలు అందించి, ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తాము" అని తెలిపారు. ఈ ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, కార్డియాలజీ, జనరల్ సర్జరీ, అనేస్తాషియా వంటి అన్ని ప్రధాన విభాగాలు అందుబాటులో ఉంటాయి. అనుభవజ్ఞులైన డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది మరియు అత్యాధునిక పరికరాలతో 24/7 అత్యవసర సేవలు, ల్యాబ్, ఫార్మసీ,సిటీ స్కాన్, ఇన్-పేషెంట్ సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం డాక్టర్లు తరుణ్ తెజ్, సంతోష్ వర్మ, ఐశ్వర్య, లక్ష్మణ్ రెడ్డి, శ్రవణ్ కుమార్, మాలోత్ రాజు, సుధాకర్ రెడ్డి, లహరీ తిరుణగారి, అలేఖ్య రెడ్డి, శృతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీ లో చేరిన ఎంసీపీఐ (యు)నాయకులు.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ కు చెందిన గూడా లావణ్య, గూడ శ్రీనివాస్ మరియు సీపీఎం, ఎం సిపి ఐ ( యు) పార్టీల నుండి తెలంగాణ రక్షణ సేన పార్టీలోకి గ్రేటర్ హైదరాబాద్ అద్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వాసిలీ చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత సమక్షంలో పార్టీ లో చేరారు. వీరి చేరికతో స్థానిక రాజకీయాల్లో ఒక ముఖ్యమైన పరిణామం ఏర్పడిందని. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పార్టీ బలోపేతానికి మరియు క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను విస్తరించడానికి ఇటువంటి చేరికలు దోహదపడతాయనీ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ తెలిపాడు. ముందు ముందు మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన తెలిపాడు. పార్టీలో కష్టపడి ప్రత్యేక గుర్తింపు, సేవలు కొనసాగిస్తామని చేరిన నాయకులు పేర్కొన్నారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృ పాటు పడతామని తెలిపారు.





## డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కు దేవిశరన్నవరాత్రుల ఆహ్వాన పత్రిక అందజేసిన దుర్గాదేవి భక్త సమాజం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ కి దేవి శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేసిన మియాపూర్, ఎఫ్.సి.ఐ. కాలనీ (సెంట్రల్ పార్క్) కి చెందిన శ్రీ దుర్గా దేవి భక్త సమాజం ప్రతినిధులు ఆనంద్ కిరణ్ , చంద్రమౌళి , మహేందర్, సుప్రజ , చంద్రకళ , లక్ష్మి లావణ్య, భవాని , మరియు నిర్వాహకులు డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి, రాబోయే శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.తేది 11-10-2026 (ఆదివారం) నుండి 21-10-2026 (బుధవారం) వరకు ఎఫ్.సి.ఐ. కాలనీ, సెంట్రల్ పార్క్ నందు మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయని నిర్వాహకులు. తెలియజేస్తూ, ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ నిమిత్తం డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ రూ. 10,116/- (పది వేల నూట పదహారు రూపాయలు) విరాళంగా అందజేసి, ఉత్సవాలు ఘనంగా మరియు విజయవంతంగా జరగాలని కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్ దైవ భక్తి, ఔదార్యానికి మరియు సహాయ సహకారాలకు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కమిటీ సభ్యులను సాంప్రదాయ శాలువాలతో సత్కరించడం జరిగినది.



## కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్:**

కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల విద్యార్థినులు స్వయంగా బతుకమ్మలను తయారు చేసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సరళ, కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్‌తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు. విద్యార్థినులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడంతో కళాశాలలో బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి.

**ఈ నెల 10వ తేదీ నుంచి దసరా సెలవులు..**

దసరా పండుగను పురస్కరించుకుని ఈ నెల 10వ తేదీ నుంచి కళాశాలకు దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. పండుగను విద్యార్థులు సంతోషంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కళాశాల వర్గాలు ఆకాంక్షించాయి.



## తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త...**

తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల సందర్భంగా హెచ్ సీ యు డిపోలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని గౌరవ అధ్యక్షులు, శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ సందర్శించారు.ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించి, యూనియన్ నాయకులు, కార్మికులతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని, కార్మికుల ఐక్యతే యూనియన్ బలమని తెలిపారు.

అనంతరం డిపోలో మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా కార్మికులకు, సిబ్బందికి ఆహారాన్ని వడ్డించారు.

ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ టి. మనోహర్, డిపో సెక్రటరీ వై.ఎస్. బసప్ప, తెలంగాణ ఆర్.టీ.సీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, చీఫ్ అడ్వైసర్ లు మహేష్ గౌడ్, ప్రసాద్, ట్రెజరర్ రవి కుమార్, కమిటీ మెంబర్స్ రవి, మల్లేశం, ఎం శ్రీశైలం, నర్సింలు, శ్రీశైలం, అనిల్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లా లో ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి .

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతి నిది**

శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, పరిశీలించారు.ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను కుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు.ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి సంతకాలు చేశారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ వెంకటాచారి,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నెమత్ హాలీ, తహసిల్దార్ లక్ష్మీనారాయణ,సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఈ వేస్ట్ డిస్పోజల్ కార్యక్రమం ప్రారంభించిన రాధాకృష్ణ.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సింగరేణి వ్యాప్తంగా నెల రోజుల పాటు స్పెషల్ డెడికేటెడ్ డ్రైవ్ – స్వచ్ఛత కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం శుక్రవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం ఎన్. రాధాకృష్ణ ప్రారంభించారు. జీఎం కార్యాలయం పరిసరాల్లో నిరుపయోగంగా ఉన్న పాడైపోయిన పరికరాలు, విడి భాగాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వయంగా సేకరించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ–వేస్ట్ సేకరణ డబ్బాలో వేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ–వేస్ట్ పరికరాలను సాధారణ చెత్తతో కలపకుండా ప్రత్యేకంగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో డిస్పోజ్ చేయడం వల్ల పర్యావరణానికి జరిగే తీవ్ర నష్టాన్ని అరికట్టవచ్చని అన్నారు. కార్యాలయాల లోనే కాకుండా, మన ఇళ్లలో కూడా పనికిరాని పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, వైర్లు, స్విచ్‌లు వంటి వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా నిర్దేశిత విధానంలో సేకరించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా సహకరించాలి అని పిలుపునిచ్చారు. కార్యాలయాన్ని, గనులను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భూగర్భ, వాతావరణ కాలుష్యానికి కారణమయ్యే ఇ–వ్యర్థాల పట్ల ఉద్యోగులు, అధికారులు అవగాహన పెంచుకోవాలని జిఎం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం జి.ఎల్. ప్రసాద్, డీ.జీఎం పర్సనల్ సి.హెచ్. అశోక్, ఏరియా ఈ అండ్ ఎం ఏ.జీఎం బాలాజీ భగవతీ, ఏ.జీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్.వి.ఎస్ ఆర్.కే.ప్రసాద్, డీజీఎం (సర్వే) బుఖ్యా దేశాయి, ఐ.టీ డి.వై.మేనేజర్ రవి, అధికారులు బాబు, ఏరియా అటవీ శాఖ అధికారి నవీన్ జీఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఆర్టీసీ ఎన్నికల్లో టీఆర్పీ రంగారెడ్డి జిల్లా కమిటీ ప్రచారం..

**మియాపూర్ నీలగిరి వార్త:**

ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) రంగారెడ్డి జిల్లా కమిటీ నాయకులు మియాపూర్--1, మియాపూర్--2, హెచ్‌సీయూ డిపోల వద్ద ప్రచారం నిర్వహించారు. ఆర్టీసీ కార్మికులను కలిసి యూనియన్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా టీఆర్పీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీని నాయకులు గుర్తుచేశారు. యూనియన్ ఎన్నికల్లో గెలిచిన ఆరు నెలల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయించేందుకు కృషి చేస్తామని మల్లన్న హామీ ఇచ్చినట్లు కార్మికులకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, శేరిలింగంపల్లి జనరల్ సెక్రటరీ జి. కురుమూర్తి ముదిరాజ్, శేరిలింగంపల్లి మైనార్టీ అధ్యక్షుడు ఖాన్ , మియాపూర్--1 డిపో ఉద్యోగి శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

లింగంపేట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించి, పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, వారికి అందిస్తున్న భోజన సదుపాయాలు, విద్యాబోధన, వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల భవిష్యత్తు లక్ష్యాలను తెలుసుకుని, వారి అభిప్రాయాలను ఆసక్తిగా విన్నారు. అనంతరం పాఠశాలలోని నిల్వ గది, కళా గదులను పరిశీలించారు. విద్యార్థినులు, పాఠశాల సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఉప ఇంజినీరింగ్ అధికారిని ఆదేశించారు. అలాగే, విద్యార్థినులకు మెరుగైన క్రీడా వసతులు కల్పించేందుకు పాఠశాల ఆటస్థలాన్ని చదును చేయడానికి రూ.3 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, సౌకర్యవంతమైన వసతి అందేలా చూడాలని తెలిపారు. విద్యార్థినులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని, పాఠశాలలో చేపట్టిన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మల్లికార్జున్, ఎల్లారెడ్డి ఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ, మండల విద్యాధికారి, పాఠశాల ప్రత్యేక అధికారి, గ్రామ సర్పంచ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# అర్హులకు తీరని అన్యాయం..

**పోలీసుల ప్రహరీ నడుమ లక్కీ డ్రా..**

**దింపుడు కళ్లెంగా తలపిస్తున్న బీ.ఆర్.ఎస్, బిజెపి పార్టీల నిరసన..**

**బాధ్యతలు మరిచి భయానక పరిస్థితిలో తహశీల్దార్..**

**కన్నెత్తి చూడని కార్మిక శాఖ మంత్రి వివేకానంద..**

–అర్హులకు అందని ద్రాక్షగా డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకం లక్కీ డ్రా జరిగిన కార్యక్రమం నల్ల నేల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అపకీర్తిని మూటగట్టుకుంది. ఎన్నికల సమయంలో కేవలం రోజుల వ్యవధిలో చెన్నూరు నియోజకవర్గం శాసనసభ్యుడిగా గెలుపొంది అనంతరం కార్మిక శాఖ మంత్రిగా సేవలు అందిస్తున్నారు గడ్డం వివేకానంద. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని మందమర్రి పట్టణంలో నిరుపేదల కల కలగానే మిగిలిపోయి అర్హులకు తీరని అన్యాయం జరగటం గమనిస్తున్న ప్రజలు ముగింపు లేని పాలకుల నయవంచన అంటూ రకరకాలుగా అభివర్ణిస్తున్నారు. ఏ ప్రభుత్వం చూసినా ఏ నాయకుడిని చూసినా గొర్రెతొక బెత్తెడుగానే సాగుతుంది పాలకుల పాలన అంటూ తల పట్టుకుంటున్న తీరు పై నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ ప్రత్యేక కథనం.

**పోలీసుల ప్రహరీ నడుమ లక్కీడ్రా..**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో 560 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించారు. చిన్నచిన్న పనులతో నివాస యోగ్యం లేక పంపిణీ ఆలస్యం జరగటం 2023 ఎన్నికలు రావడం విరామం లేకుండా చేసింది. ఇళ్ల కోసం బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు మొదటి విడతలో భాగంగా గత ఏడాది జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సమక్షంలో లక్కీ డ్రా ద్వారా 250కి పైగా కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేయగా కొన్ని కుటుంబాలు ఇప్పటికి నివాసం ఉండకపోవడం అక్కడ సాక్షాత్కరిస్తుంది. మిగిలిన మూడు వందలకు పైగా ఉన్న ఇళ్లను ఆగస్ట్ 25వ తేదీన రెండవ విడతలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్, మందమర్రి సి.ఐ రమేష్ సహా పెద్ద ఎత్తున పోలీస్ బలగాల ప్రహరీ నడుమ లక్కీ డ్రా నిర్వహించారు. ఎంపికకు ముందు నిరుపేదలు పెట్టుకున్న దరఖాస్తులను తారుమారు చేసి రాజకీయ పలుకుబడి కలిగిన వారికి, అధికారుల బంధు మిత్రులకు, పైరవీకారుల చేతివాటంతో మరికొందరికి, అధికార పార్టీకి చెందిన వారికి, కొన్ని స్థానికేతరుల పేర్లను మండలంలోని ఓ కార్యాలయంలో రాత్రికి రాత్రే నూతనంగా చేర్చి అసలైన అర్హుల పేర్లను తొలగించి 50 మందికి పైగా అనర్హులకు కేటాయించడం జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించి 45 రోజులు గడిచిన నేటివరకు ఇళ్ల మంజూరుకు సంబంధించిన తుది జాబితా వివరాలను ప్రకటించకుండా రహస్యంగా ఉంచడం చూస్తే అనేక అనుమానాలను కలిగిస్తుంది. తన బాధ్యతలు మార్చి అధికార పార్టీకి అంధ భక్తుడిగా మందమర్రి తహసిల్దార్ మారారని అర్హులకు తీరని అన్యాయం చేయడంలో ముందువరుసలో ఉన్నట్లు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి.

**దింపుడు కళ్లెంగా తలపిస్తున్న బీ.ఆర్.ఎస్, బిజెపి పార్టీల నిరసన..**

–గులాబీ ప్రభుత్వం పురుడుపోసిన బిడ్డకు కాంగ్రెస్ ప్రభుత్వం నామకరణం చేయడం విడ్డూరంగా ఉందని ప్రశ్నించారు బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నేత బండారి సూరిబాబు. లక్కీ డ్రా నిర్వహణ మండల అధికారులు చేసిన మార్పులతో బి.ఆర్.ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో నలభై రోజుల క్రితం నిరసన తెలిపారు. అదే సమయంలో గూడు లేని నిరుపేదల పద్నాలుగు ఏళ్ల కల నమ్మకం చెన్నూరు నాయకుల అధికారం అని బిజెపి పార్టీ నాయకులు చప్పిడి నరేష్, జిల్లా నాయకులు నాగనూరి వెంకటేష్ గౌడ్, దుర్గం అశోక్ అన్నారు. తెలంగాణలో పేదలకు గూడు నీడ కల్పించేందుకు డబుల్ బెడ్ రూం ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అనర్హులకు కేటాయిస్తూ పేదలపాలిటి శాపంగా మారిందని అన్నారు. లక్కీ డ్రా ద్వారా జరిగిన ఒకటి రెండు రోజుల వ్యవధిలో రెండు పార్టీల నాయకులు తహసిల్దార్ కార్యాలయం కేంద్రంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేశారు. ఇరు పార్టీల నాయకులు వేరువేరుగా మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారుల బంధు మిత్రులకు మండల అధికార యంత్రాంగం మోసపుటెత్తుగడలతో ఇళ్లు పంచుకున్నట్లు ఆరోపించారు. ఎన్నో ఆశలతో సంవత్సరాల పాటు ఎదురుచూస్తున్న అర్హులు తమ నోటి దగ్గర కూడు లాగేసుకున్నట్లు భావించిన తరుణంలో ఈ నాయకుల నిరసన ప్రదర్శనలు కాస్త ఆయా పార్టీల పట్ల విశ్వాసం నమ్మకాన్ని మొదట కలిగించింది. రోజులు గడిచిన తహసిల్దార్ కార్యాలయం చుట్టూ అర్జీలు పట్టుకొని తిరుగుతున్న బాధితులకు ఇళ్ల గురించి సరైన సమాచారం లేకపోవడంతో బీ.ఆర్.ఎస్, బిజెపి పార్టీల నిరసన కేవలం దింపుడు కళ్లెంల మాత్రమే ఉందని అంటున్నారు. మండలంలో అన్ని పార్టీలు భలమైన కొందరు నాయకులు సిండికేట్ గా ఏర్పడి అర్హులకు అన్యాయం చేస్తున్నారని విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు.

**కన్నెత్తి చూడని కార్మిక శాఖ మంత్రి వివేకానంద..**

మందమర్రిలో రెండు విడతలుగా జరిగిన ఇళ్ల లక్కీ డ్రా కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద హాజరు కాకపోవడం విశేషం. గతంలో బాల్క సుమన్ శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో మొదలైన పనులకు మంత్రి వివేకానంద శంకుస్థాపనలు చేయడం ప్రారంభించడం జరిగిన సంఘటనలు ఉన్నాయి. డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ వంటి ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి రాకపోవడం పాలకుల ఆదేశాలను తుచతప్పకుండ పాటిస్తున్న అధికారులు నిర్వహించడంతో అనేక అనుమానాలకు, ఆరోపణలకు, అన్యాయానికి అద్దం పడుతున్నాయి నిరసనల ప్రదర్శనలు. రాజకీయ పార్టీల నిరసనలు, అర్హుల ఆవేదన, ఇళ్ల పేరుతో తమ వద్ద డబ్బులు దండుకున్నారు అంటూ ఓట్లు వేసిన ప్రజలు అనేక ఆరోపణలు చేస్తున్న సందర్భంలో మంత్రి మాట్లాడాల్సిన అవసరం ఉంది. అర్హుల బ్రతుకుల పై అవినీతి, అక్రమ, అనైతికత చర్యలు అనే ఓ సాకుగా ఉన్న అధికారుల తెర తొలగిపోతే ఈ అన్యాయానికి పదవిలో ఉండే గౌరవ మంత్రివర్యులను రేపు జవాబుదారీ చేసి చూసే ఆలోచన అమాయక ప్రజలకు ఉండదంటారా?. బాధ్యతలు మరిచి భయానక పరిస్థితిలో తహసిల్దార్ ఉన్నట్లు తీవ్ర చర్చకు తెరలేపింది. ఈ సందర్భంగా నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి ప్రశ్నలకు తహసిల్దార్ స్పందన పై మరో కొనసాగింపుగా కథనం...














# నిర్ణీత గడువులోగా కస్టమ్ మిల్లింగ్ బియ్యం పంపిణీ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

లింగంపేటలోని ఉమా మహేశ్వర్ రైస్ మిల్లును శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తనిఖీ చేసి, మిల్లులో జరుగుతున్న ధాన్యం మిల్లింగ్ ప్రక్రియతో పాటు కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్) పంపిణీ పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లులో ధాన్యం మిల్లింగ్ కార్యకలాపాలను పరిశీలించిన కలెక్టర్, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ), తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు సరఫరా చేయాల్సిన సీఎంఆర్ బియ్యం నిల్వలు, ఇప్పటివరకు పంపిణీ చేసిన బియ్యం పరిమాణం, ఇంకా పెండింగ్‌లో ఉన్న బియ్యం వివరాలపై సమీక్షించారు.

పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బియ్యం పంపిణీని వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌సీఐ, పౌర సరఫరాల సంస్థకు బియ్యం సరఫరా పూర్తి చేయాలని మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, బియ్యం పంపిణీకి సంబంధించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని రైస్ మిల్లుల యాజమాన్యాలు తమకు కేటాయించిన సీఎంఆర్ బియ్యాన్ని నిర్ణీత గడువులోగా పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. బియ్యం సరఫరాలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఈ తనిఖీలో ఆర్డీఓ ప్రభాకర్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న.

### తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరేళ్ల శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద సందర్శించారు ఆమె వెంట తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఆలయ ఈవో అర్చకులు ఘన స్వాగతం పలికారు. పూజానంతరం మహాదాషీరోచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



## న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రాంతంలో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్ ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధానోపాధ్యాయురాలు కోడం సబితా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కోడం శ్రీధర్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను మనం పాటిస్తూ భావితరాలకు అందజేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.కోడం సబితా మాట్లాడుతూ గునుగు పూలు, తంగేడు.కట్ల ,గుమ్మడి,, చామంతి వంటి తీరొక్కపూలతో అలంకరించిన బతుకమ్మ భావితరాలకు భవిష్యత్తును మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు.ఈ కాలంలో వచ్చే కాలానుగ్రత వ్యాధుల నుంచి రక్షణ పొందుటకు పూర్వీకుల ద్వారా మనం పొందిన ఆహారం సత్తుపిండి నువ్వుల పొడి .చలివిడి ముద్ద వంటి పదార్థాలు ఆరోగ్యాన్నిస్తాయని తెలిపారుఈరోజు నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి తమ పిల్లలను అందంగా ముస్తాబు చేసి బతుకమ్మలతో పాఠశాలకు పంపించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి బాలికలు సుమారు 150 మంది తమ చేత తయారు చేసిన బతుకమ్మలతో పాఠశాలకు హాజరయ్యారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఉర్సు చెరువు పరిసర ప్రాంతాలను.

### మహా నగరపాలక సంస్థ సహకారంతో పరిసరాలను శుభ్రం చేయించిన.

### 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బొడ్డెమ్మ బతుకమ్మల నిమజ్జన మునకు విచ్చేయు మహిళలకు దోమల వలన హానికరం కాకుండా వాటిని పారదోలడానికి వరంగల్ మహానగర పాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో మురుగు నీరు ఉన్నచోట్ల మలేరియా సిబ్బంది రసాయనిక పదార్థములతో స్ప్రే కొట్టుతున్న విధానాన్ని ఆయిల్ బాల్స్ వేస్తున్న తీరును 40 డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసినారు శుక్రవారం రోజున మలేరియా హెల్త్ అసిస్టెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో నిమజ్జన ము జరుగు ప్రదేశాలలో దోబీ ఘాట్ హౌస్ మురు గు నీరు ఉన్న వాటిలో ఆయిల్ బాల్సును వేసినారు మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని ఇండ్లలో పేరుకుపోయిన మురుగునీటి నిల్వలను వెంటనే పార బోయాలని లేనిచో దోమలు పుట్టుక వచ్చి ప్రజలకు హాని చేకూర్చున్నందున అనేకమంది ప్రజలు అనారోగ్యమునకు గురై ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నారన్నారు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండుటకు ఇండ్లలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు శ్రద్ధలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శివకుమార్ మలేరియా సిబ్బంది ప్రదీప్ శ్యామ్ రాజు బాబురావు లు ఉన్నారు.



## సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం బాణసంచా అమ్మకాలు జరపాలి.

### బాణసంచా ప్యాకెట్స్ పై క్యూ ఆర్ కోడ్ తప్పనిసరిగా ఉండాలి..

### సిసి చైర్మన్ మొగిలిచర్ల సుదర్శన్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాబోయే ,దసరా,దీపావళి పండుగల సందర్భంగా టపాసులు కొనుగోలు విషయం లో వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఫైర్ వర్క్స్ ట్రేడర్ సుప్రీం కోర్టు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అమ్మకాలు సాగిస్తున్నారని, నాణ్యత లేని ,ప్రమాదకరమైనవి అమ్మకాలు జరుపుతున్నారు తద్వారా ఆర్థికంగా, ఆరోగ్యపరంగా , పర్యావరణ నష్ట పరంగా వినియోగదారులు తీవ్రంగా నష్ట పోతారని సీ సీ సీ . చైర్మన్ మొగిలిచర్ల సుదర్శన్ అన్నారు. శుక్రవారం శివనగర్లోని సమాఖ్య కార్యాలయం లో వరంగల్ ఉమ్మడి జిల్లా సమాఖ్య ప్రతినిధుల సమావేశం మురారిశెట్టి యశ్వంత్ కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ .ట్రై సిటీ లో పెద్దఎత్తున జరుగుతున్న బాణసంచా అమ్మకాలకు తప్పనిసరిగా , "సర్టిఫికెట్ ఆఫ్ సైంటిఫిక్, ఇండస్ట్రియల్ రీసెర్చ్ - నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్ " "పెట్రోలియం అండ్ ఎక్స్ప్లోజన్ సేఫ్టీ ఆర్గనైజేషన్ వారి సర్టిఫికెట్లు" కలిగి ఉన్న ఉత్పత్తులనే బాణాసంచా అమ్మకదారులు అమ్మలనీ, ప్రతి పాకెట్ పై "కోడ్ ముద్రించబడి అవీ కేవలం "గ్రీన్ క్రాకర్స్ " అయి ఉండాలన్నది ప్రధాన నిబంధన కాబట్టి వినియోగదారులు అప్రమత్తంగా గమనించాలని ఆయన కోరారు. సమాఖ్య ఈ మధ్య నిర్వహించిన "టెస్ట్ పర్చేజ్ " లో వరంగల్ చిన్న బ్రిడ్జి, హంటర్ రోడ్,పాత బీటుబజార్, హన్మకొండ, కాజీపేట్ ప్రాంతాల్లో కొనుగోలు లో ఎవ్వరు " ఒరిజినల్ బిల్లు" లు ఇవ్వలేదనీ , అధిక ధరలు, షాపు షాపుకి ఒకే వస్తువు ధరలు వ్యత్యాసాలున్నాయనీ ప్యాకెట్ల పై" క్యూ ఆర్" కోడ్లు లేవు. ఎక్కడ గ్రీన్ క్రాకర్స్ కన్పించలేదు. ఈ అన్ని సమస్యలపై సంబంధిత అధికారులకు సమాఖ్య ఆధారిత ఫిర్యాదు చేయబోతున్నదనీ, ముఖ్యంగా " కిలో తూకం ధర" ద్వారా అమ్మకాలు జరపొద్దనీ ,అది చట్ట విరుద్ధమని,ఆవిధానం లో కొనకూడదనీ అందులో సగానికి సగం ధరలోనూ,నాణ్యతలోనూ మోసం జరుగుతున్నదని ఆయన అన్నారు. ఈ విషయాలు ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా సమాఖ్య ప్రతినిధులు వివిధ మాధ్యమాల ద్వారా వినియోగదారులకు తెలిపి చైతన్య పరచాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశం లో జిల్లా ప్రతినిధులతో పాటు టెక్నికల్ అండ్ లీగల్ అడ్వైసర్ లు దిద్ది లక్ష్మినారాయణ, బండి అనిల్ కుమార్, రాయబారపు భిక్షపతి, శ్రీనివాస్, కిషన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు.

### లయన్ డాక్టర్ ఆడేపు రవీందర్ ఆధ్వర్యంలో.

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన చైర్మన్ బేతి అశోక్ బాబు, ఎం సి సభ్యులకు ఘన సన్మానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ చారు బౌలి పద్మశాలి సంఘం లో వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా చైర్మన్ నూతనంగా ఎన్నికైన బేతి అశోక్ బాబు ని ఘనంగా కాలువతో సత్కరించారు అలాగే ఎం సి సభ్యులు కుసుమ సత్యనారాయణ రమేష్ బాబు ముల్క ప్రసాద్ అశోక్ బాబులను వీరిని కూడా సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది అనంతరం ఆడెపు రవీందర్ మాట్లాడుతూ చైర్మన్ గారిని ఉద్దేశించి సమాజ సేవలో రెడ్ క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి పేదలు బాధితులు ఆపదలో ఉన్న వారిని అండగా నిలవాలని ఆకాంక్షించారు అలాగే పద్మశాలి సమాజం మీకు ఎల్లవేళలా అండగా ఉంటారని అన్నారు. ఇందులో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, డివిస్ మూర్తి, కుసుమ సతీష్ ,గోరంట్ల రాజు, సామంతుల శ్రీనివాస్, నందాల చందర్ బాబు, నిరంజన్, వంగారి, సూరనారాయణ, సంగీత్ శ్యామ్, రమేష్ ,దీన్ దయాల్ పద్మశాలి కులం బాంధవులు పాల్గొన్నారు.



## సంప్రదాయాల సౌరభం.. సద్దుల బతుకమ్మకు ఘనమైన ఏర్పాట్లు.

### జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు ఆనందోత్సాహాలతో జరుపుకునేలా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది.బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న తెలిపారు.శు క్రవారం కమిషనర్ హన్మకొండ నగర పరిధిలోని హసన్పర్తి చెరువు, భీమారం చెరువు తదితర ప్రాంతాలను సందర్శించి బతుకమ్మ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ, పండుగకు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని, అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు.బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సురక్షితంగా పండుగలో పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, తాగునీరు, విద్యుత్ దీపాలు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.నిమజ్జన కార్యక్రమాలు పూర్తయిన వెంటనే చెరువుల పరిసరాలను శుభ్రం చేయాలని, పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉంటూ నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.బతుకమ్మ పండుగ మన సంస్కృతికి ప్రతిబింబం. ఆడపడుచుల ఆనందమే పండుగకు అసలైన శోభ. మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా పండుగను జరుపుకునేలా, నగరంలో పండుగ వాతావరణం వెల్లివిరిసేలా జీడబ్ల్యూఎంసీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు.ఈ పర్యటనలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవికుమార్, ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

### రైతులకు మెరుగైన సేవలు అందించడమే సహకార సంఘాల బాధ్యత .

### సంగెం పీఏసీఎస్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరైన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సంగెం మండల కేంద్రంలోని పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) సొసైటీలో నూతనంగా నామినేటెడ్ చైర్పర్సన్గా నియమితులైన శ్రీమతి జనగాం విజయ రమేష్ గారు,కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రక్ష సబకి కృషి చేయాలని సూచించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, సంఘం అభివృద్ధికి సమష్టిగా పనిచేయాలని కోరారు. వ్యవసాయ రైతుల కుటుంబాల్లో ఆనందం నింపడమే లక్ష్యంగా సొసైటీలను బలోపేతం చేస్తున్నామన్నారు. క్లస్టర్ వారిగా ఫార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేస్తామని,కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతులు అందిపుచ్చుకోవాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నూతన పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని సూచించారు.రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందించడంలో పీఏసీఎస్ సొసైటీల బాధ్యత ఎంతో ముఖ్యమైనదని అన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.